# సన్‌రైజ్ స్టార్టప్‌లో 'హెల్త్ సాతి' ప్రారంభం



యాప్‌ను ప్రారంభిస్తున్న ఐటీ అడ్వైజర్ జేపీ చౌదరి

విశాఖపట్నం, మార్చి 25, (ఆంధ్రజ్యోతి): సన్‌రైజ్ స్టార్టప్ భవనం పైఅంతస్థులో సాయి(ఎస్ఏఐ)లో 'హెల్త్ సాతి' యాప్‌ను శుక్రవారం ఐటీ అడ్వైజర్ జేపీ చౌదరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి ఈ యాప్ ఎంతో ఉపకరిస్తుందన్నారు. వైద్యం, వ్యాధులు, తీసుకోవాల్సిన చికిత్స వంటి వాటిపై ఎన్నో సూచనలందిస్తుందని చెప్పారు. హెల్త్‌కేర్ రంగంలో ఇటువంటి యాప్స్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గోవిన్ క్యాపిటల్ సీఈఓ ఆనంద్‌గోవిందలూరి, హెల్త్‌సాతి సీఈఓ రాజశేఖర్, కోఫౌండర్ భైరవమూర్తి, మెంటర్ అండ్ అడ్వైజర్ పీవీఎస్ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.